జాతీయ తెలుగు దినపత్రిక RNI - TGTEL/25/A0348

# సందేశ టైమ్స్

నిజం దాగదు - వార్త ఆగదు

PUBLISHED: TG & AP సంపుటి : 1 సంచిక: 172 మంగళవారం 18 నవంబర్- 2025 పేజీలు : 4 వెల 2 /-

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికి అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

## సౌదీ బస్సు ప్రమాదం..



## ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

మిగతా 2లో...

### సౌదీ బస్సు ప్రమాదంపై

## సీఎం చంద్రబాబు,సీఎం పవన్, జగన్ సంతాపం



(సందేశం టైమ్స్): సౌదీ అరేబియాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో తెలంగాణకు చెందిన పలువురు ఉమ్రా యాత్రికులు మరణించడం పట్ల ఆంధ్రప్రదేశ్ రాజకీయ ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సహా పలువురు నేతలు మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు.ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రి సంతాపం

సీఎం చంద్రబాబు నాయుడు: “పవిత్ర ఉమ్రా యాత్రలో తెలంగాణకు చెందిన మన సోదర సోదరీమణులు మరణించారన్న వార్త నన్ను తీవ్రంగా కలచివేసింది. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ప్రార్థిస్తున్నాను” అని ఎక్స్ ( వేదికగా ఆయన పేర్కొన్నారు.

2లో



### ఐబొమ్మ నిర్వాహకుడి అరెస్ట్...

## సజ్జనార్ కు పవన్ కల్యాణ్ అభినందనలు

ఐబొమ్మ వెబ్‌సైట్ నిర్వాహకుడిని అరెస్ట్ చేయడంపై పవన్ కల్యాణ్ స్పందన

పైరసీ వల్ల చిత్ర పరిశ్రమ తీవ్రంగా నష్టపోతోందని ఆందోళన


బెట్టింగ్, పొంజీ స్కీమ్‌లపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ చర్యలనూ కొనియాడిన పవన్

ఈ చర్యలు భారత సినీ పరిశ్రమకు మేలు చేస్తాయని వ్యాఖ్య

2లో

### విశాఖ ఉక్కుపై

## ప్రభుత్వం కీలక ప్రకటన



అమరావతి, (సందేశం టైమ్స్): విశాఖపట్నం ఉక్కుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఈ సంస్థను ప్రైవేటైజేషన్ చేయడం లేదని.. ప్రగతి వైపు ప్రస్థానం సాగిస్తుందని స్పష్టం చేసింది. ఎన్డీయే ప్రభుత్వ సహకారంతో వైజాగ్ స్టీల్ ప్లాంట్ బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేసింది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 17 నెలల్లో రూ.15 వేల కోట్ల సాయం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించనట్లు తెలిపింది. ఇక ఓవరాల్ కెపాసిటీ యుటిలైజేషన్‌ను 17 నెలల్లో 48 నుంచి 79 శాతానికి పెంచినట్లు సోదాహరణగా వివరించింది. దేశంలో మరే పబ్లిక్ సెక్టార్ కంపెనీకీ ఇవ్వని స్థాయిలో ప్రభుత్వాలు ఈ ఆర్థిక సాయం అందించినట్లు ప్రకటించింది.ఇంతకీ ఏం జరిగిందంటే..విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ యాజమాన్యం ఇటీవల ఒక సర్క్యులర్ జారీ చేసింది. ఇది కార్మికుల్లో ఆందోళనకు కారణం అవుతుందని తెలుస్తుంది.

2లో

### అభివృద్ధి బాటలో

## ఆంధ్ర



ఏపీకి పెట్టుబడి వెల్లువ తరలివస్తున్న పెద్దపెద్ద కంపెనీలు ఒప్పందాలే కాదు శంకుస్థాపనలు కూడా లక్షల సంఖ్యలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలుయువతలో నూతన ఉత్తేజం నింపిన సీఐఐ సమ్మిట్ చంద్రబాబు చాతుర్యంతో డాదిలో గాడిన పడిన పాలన జగన్‌ది అరాచక పాలనఅభివృద్ధికి కేరాఫ్ గా చంద్రబాబు పాలన విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేని శివనాథ్ అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి దిశగా ప్రభుత్వం ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, శ్రీరాం తాతయ్య..

2లో

### 'ఐబొమ్మ'ను పూర్తిగా మూసివేశాం.. క్షమించండి:

## ఐబొమ్మ వెబ్‌సైట్‌లో అధికారిక సందేశం





ప్రముఖ పైరసీ వెబ్‌సైట్ ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవి అరెస్ట్ అతని చేతే వెబ్‌సైట్లను మూయించిన హైదరాబాద్ పోలీసులు దేశంలో సేవలు శాశ్వతంగా నిలిపివేస్తున్నట్లు వెబ్‌సైట్‌లో సందేశం భార్య ఇచ్చిన సమాచారంతో కూకట్‌పల్లిలో పట్టుబడ్డ నిందితుడు కరీబియన్ దీవుల నుంచి పైరసీ దందా నిర్వహణ

(సందేశం టైమ్స్): తెలుగు సినీ పరిశ్రమకు కొరకరాని కొయ్యగా మారిన పైరసీ వెబ్‌సైట్ 'ఐబొమ్మ' తన సేవలను శాశ్వతంగా నిలిపివేసింది. ప్రస్తుతం ఈ వెబ్‌సైట్‌ను ఓపెన్ చేసే ప్రయత్నం చేయగా, “మీరు ఇటీవల మా గురించి విని ఉండవచ్చు లేదా మొదటి నుండి మాకు నమ్మకమైన అభిమానిగా ఉండవచ్చు. ఏదేమైనా,

2లో

### టీడీపీ ఎంపీ తల్లి డిజిటల్ అరెస్ట్..!

## 1.7 కోట్లు కొట్టేశారు...!



(సందేశం టైమ్స్): ఏపీలో ఓ టీడీపీ ఎంపీ తల్లి, మరో టీడీపీ ఎమ్మెల్యే భార్యనే సైబర్ నేరస్తులు టార్గెట్ చేసుకున్నారు. డిజిటల్ అరెస్టు పేరుతో ఆమె నుంచి ఏకంగా 1.7 కోట్లు కొట్టేశారు. ఈ విషయాన్ని సదరు టీడీపీ ఎమ్మెల్యే ఇవాళ వెల్లడించారు. ఐబొమ్మ పేరుతో జరుగుతున్న సినీ పైరసీ కేసును తెలంగాణ పోలీసులు ఛేదించిన నేపథ్యంలో సినీ హీరో నాగార్జున తన కుటుంబ సభ్యుల్ని కూడా రెండు రోజుల పాటు డిజిటల్ అరెస్టు చేశారని ఇవాళ వెల్లడించారు. అదే సమయంలో ఈ మోసం బయటకి వచ్చింది. దేశంలో ఇప్పటికే పలు చోట్ల సాధారణ ప్రజల నుంచి వీఐపీల వరకూ ఫోన్ చేసి మీరు డిజిటల్ అరెస్టు అయ్యారంటూ సైబర్ నేరగాళ్లు భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్న ఘటనలు చోటు చేసుకుంటున్నాయి.

2లో

### అంకితభావంతో

## బాధ్యతలు నిర్వర్తించాలి

*సమన్వయంతో దీక్షల విరమణ పూర్తి చేయాలి*

*దుర్గగుడి చైర్మన్ బుర్ర గాంధీ ఈవో శీనా నాయక్..*

*భవానీ దీక్షల విరమణ పై సమీక్ష..*



ఎన్టీఆర్ (సందేశం టైమ్స్): కనకదుర్గమ్మ వారి దర్శనానికి వచ్చే భక్తులకు శీఘ్ర దర్శనం కల్పించడంతోపాటు అవసరమైన చర్యలన్నీ సమన్వయంతో సిబ్బంది అధికారులు తీసుకోవాలని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ బొర్రా గాంధీ కార్యనిర్వాహన అధికారి శీనా నాయక్ లు సూచించారు.

2లో

## 3 రంగాల్లో అధిక పెట్టుబడులు: టీడీపీ


(సందేశం టైమ్స్): సీఐఐ భాగస్వామ్య సదస్సుకు అంచనాలకు మించిన స్థాయిలో పెట్టుబడులు వచ్చాయని టీడీపీ పేర్కొంది. రూ.13 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని, 16,31,188 ఉద్యోగాలకు భరోసా లభించిందని పేర్కొంది. మూడు రంగాల్లో అధిక పెట్టుబడులు వచ్చాయని తెలిపింది. ఇంధన రంగంలో రూ.5,33,351 కోట్లు, పరిశ్రమల రంగంలో రూ.2,80,384 కోట్లు, మౌలికాభివృద్ధిలో రూ.2,01,758 కోట్లు వచ్చాయని పేర్కొంది. అత్యల్పంగా వస్త్ర పరిశ్రమ, ఆరోగ్య, విద్యా రంగాల్లో పెట్టుబడులు వచ్చాయని వెల్లడించింది.

## ఢిల్లీ కాలుష్యంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

తాత్కాలిక పరిష్కారాలతో కాలుష్యాన్ని అరికట్టలేమన్న సుప్రీంకోర్టు

రాజధానిలో నిర్మాణాలపై నిషేధం విధించేందుకు నిరాకరణ

పర్యావరణ ఆందోళనలు, అభివృద్ధి మధ్య సమతుల్యం ఉండాలని సూచన



(సందేశం టైమ్స్): ఢిల్లీ, ఎన్సీఆర్ ప్రాంతంలో వాయు నాణ్యత సూచీ తరచూ 300 నుంచి 400 దాటుతున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. తాత్కాలిక పరిష్కారాలతో కాలుష్యాన్ని అరికట్టలేమని పేర్కొంది. కాలుష్యం నేపథ్యంలో రాజధానిలో నిర్మాణాలపై నిషేధం విధించేందుకు అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది.

మొదటి పేజీ తరువాయి

# సౌదీ బస్సు ప్రమాదం..

సౌదీ అరేబియాలో ఘోర బస్సు ప్రమాద ఘటన చోటుచేసుకుంది. మక్కా నుంచి మదీనాకు వెళ్తుండగా.. బదర్-మదీనా ప్రాంతంలో రోడ్డు ప్రమాదం జరిగింది. డీజిల్ ట్యాంకర్‌ను బస్సు ఢీకొట్టడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో స్పాట్‌లోనే 42 మంది సజీవ దహనమయ్యారు. ఈ దుర్ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ 'ఎక్స్' వేదికగా స్పందించారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ ఘటనలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. రియాద్‌లోని భారత ఎంబసీ, జెడ్డాలోని కాన్సులేట్ అవసరమైన సహాయం అందిస్తాయని వెల్లడించారు. మదీనా-మక్కా రహదారిపై జరిగిన బస్సు ప్రమాదం సౌదీ అరేబియా ప్రభుత్వ అధికారులతో భారత ప్రతినిధులు నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారని ఆయన తెలిపారు. మదీనా-మక్కా రహదారిపై జరిగిన బస్సు ప్రమాదంలో భారతీయులు ప్రాణాలు కోల్పోవడం తనను తీవ్రంగా కలిచివేసిందని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు అన్నారు. రాయబార కార్యాలయ అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు. అధికారులు ప్రమాదానికి సంబంధించిన మరిన్ని వివరాలు సేకరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు కిరణ్ రిజిజు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కష్ట సమయంలో వారికి దేవుడు ధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు.

### 'ఐబొమ్మ'ను పూర్తిగా మూసివేశాం.. క్షమించండి:

## ఐబొమ్మ వెబ్‌సైట్‌లో అధికారిక సందేశం

మీ దేశంలో మా సేవలు శాశ్వతంగా నిలిపివేయబడ్డాయని చెప్పడానికి మేము చింతిస్తున్నాము. నిరాశకు మేము క్షమాపణలు కోరుతున్నాము" అనే సందేశం కనిపిస్తోంది. ఈ వెబ్‌సైట్ నిర్వాహకుడు ఇమ్మడి రవిని ఇటీవల హైదరాబాద్ పోలీసులు అరెస్ట్ చేసిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. విశాఖపట్నంకు చెందిన ఇమ్మడి రవి, కరీబియన్ దీవులలో నివసిస్తూ ఐబొమ్మ, బప్పం టీవీ వంటి పైరసీ వెబ్‌సైట్లను నిర్వహిస్తున్నాడు. కొత్త సినిమాల మాస్టర్ ప్రింట్లను దొంగిలించి వాటిని అప్‌లోడ్ చేయడం ద్వారా భారీగా డబ్బు సంపాదించాడు. అయితే, తన భార్యతో విడాకుల ప్రక్రియ కోసం భారత్‌కు వచ్చినప్పుడు ఆమె ఇచ్చిన సమాచారంతో పోలీసులు రంగంలోకి దిగారు. కూకట్‌పల్లిలోని అతని నివాసంలో రవిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ అనంతరం, పోలీసులు రవి చేతే ఐబొమ్మ, బప్పం టీవీ వెబ్‌సైట్లను పూర్తిగా మూసివేయించారు. ఈ పైరసీ దందా ద్వారా సంపాదించిన డబ్బుతో రవి హైదరాబాద్‌లో సుమారు రూ. 3 కోట్ల విలువైన ఇల్లు కొనుగోలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. తాజా పరిణామంతో ఈ రెండు వెబ్‌సైట్లు ఇప్పుడు అందుబాటులో లేకుండా పోయాయి.

## అంకితభావంతో బాధ్యతలు నిర్వర్తించాలి

డిసెంబర్లో జరిగే భవానీ దీక్షల విరమణ సందర్భంగా అంకితభావంతో బాధ్యతలు నిర్వహించాలన్నారు. భవానీ దీక్షలు విరమణ-2025 సందర్భంగా చేయబోయే ఏర్పాట్లు కోసం ఆలయ ధర్మకర్తలమండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ ), కార్యనిర్వాహణాధికారి వి. కే. శీనానాయక్ సంయుక్తంగా ఆలయ అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. మహామంటపం 4వ అంతస్తులో జరిగిన సమావేశంలో వైదిక కమిటీ, ఇంజినీరింగ్, ఫెస్టివల్, అన్నదానం, ప్రసాదాల తయారు, ప్రధాన ఆలయం అధికారులు పాల్గొన్నారు. డిసెంబర్ 4న జరిగే కలశ జ్యోతి ఊరేగింపు కార్యక్రమం విజయవంతం చేయాలని, దీక్షా విరమణ సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని, ఇరుముడి పాయింట్లు, హోమగుండాలు ఏర్పాటు, అన్న ప్రసాదం, లడ్డు ప్రసాదం సమృద్ధిగా భక్తులకు ఏర్పాటు చేయాలని చైర్మన్ బొర్రా రాధాకృష్ణ కోరారు. దర్శన క్యూలైన్లు, మంచి నీరు ఏర్పాటు, మెడికల్ క్యాంప్స్ ఏర్పాటు, గిరి ప్రదక్షిణ మార్గం, కేశఖండన ఏర్పాటు, భక్తుల పుణ్యస్నానాలు ఏర్పాటు సరైన రీతిలో జరగాలని, మైక్ ప్రచారం, ఉచిత బస్ నిర్వహణ ప్రణాళిక ప్రకారం జరగాలని ఈవో శీనా నాయక్ ఆదేశించారు. రేపు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో వివిధ ప్రభుత్వశాఖలతో జరిగే భవాని దీక్షల సమావేశం లో మరిన్ని నిర్ణయాలు పై చర్చించి నిర్ణయాలు ఉంటాయని, ఈ సంవత్సరం దీక్షా విరమణ కి భక్తులసంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున అప్రమత్తం గా విధులు నిర్వర్తించాలని సిబ్బంది ని ఈవో కోరారు.

## టీడీపీ ఎంపీ తల్లి డిజిటల్ అరెస్ట్..!

## 1.7 కోట్లు కొట్టేశారు..!

వీటిని అడ్డుకోవడానికి పోలీసులు ఎంత ప్రయత్నిస్తున్నా ఫలితం ఉండటం లేదు. ఇదే క్రమంలో ఏపీలో మైదుకూరు టీడీపీ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ భార్య, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ తల్లిని కూడా ఇలాగే సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్టు పేరుతో నిండా ముంచినట్లు తెలుస్తోంది. %ూశ్రీంశీ =ఖుం% "డొనాల్డ్ ట్రంప్ బిగ్ %-%యూటర్న్%-%- భారత్ కు భారీ ఊరట" పుట్టా సుధాకర్ యాదవ్ భార్యకు సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్టు పేరుతో బెదిరించి ఏకంగా రూ. 1.7 కోట్లు కొట్టేశారని స్వయంగా ఆయనే వెల్లడించారు. దీనిపై సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ ఘటనపై విచారణ జరిపిన పోలీసులు ఏడుగురు నిందితుల్ని అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. వీరిలో ఢిల్లీ ఐడీఎఫ్సీ బ్యాంక్ మేనేజర్ కూడా ఉన్నట్లు సమాచారం. దీంతో బ్యాంక్ సిబ్బంది సాయంతోనే డిజిటల్ అరెస్టుల పేరుతో సైబర్ నేరస్తులు చెలరేగిపోతున్నట్లు అర్థమవుతోంది.

## అభివృద్ధి బాటలో ఆంధ్ర

ఎన్టీఆర్ బ్యూరో, పల్నాటి సాక్షి : చంద్రబాబు నాయుడు పరిపాలన దక్షిత, చాతుర్యం కారణంగా ఏడాదిన్నరలోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి బాటలో పయనిస్తుందని విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్ పేర్కొన్నారు. చంద్రబాబుపై ఉన్న నమ్మకంతో పెట్టుబడులు ప్రవాహంలో వస్తున్నాయన్న ఆయన కేవలం ఒప్పందాలే కాకుండా శంకుస్థాపనలు కూడా చకచకా జరుగుతున్నాయన్నారు. జగన్ ఐదేళ్లు అరాచక పాలన చేస్తే, అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా చంద్రబాబు పాలన నిలుస్తోందని వ్యాఖ్యానించారు. ఇటీవల విశాఖపట్నంలో నిర్వహించిన సీఐఐ సమ్మిట్ విజయవంతమైన నేపథ్యంలో విజయవాడలోని గురు నానక్ కాలనీలో ఉన్న పార్లమెంట్ సభ్యుడు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో ఎంపీ కేసీనేని శివనాథ్ మాట్లాడుతూ విశాఖ లో జరిగిన సదస్సులతో రూ. 13.50 లక్షల కోట్లు పెట్టుబడులు ఏపీకి రావడం శుభ పరిణామమన్నారు.

మొదటి పేజీ తరువాయి

## సౌదీ బస్సు ప్రమాదంపై

## సీఎం చంద్రబాబు,సీఎం పవన్, జగన్ సంతాపం

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్: మదీనా సమీపంలో జరిగిన ఈ ప్రమాదంలో 42 మంది భారతీయులు మరణించడం హృదయ విదారకమని అన్నారు. మృతుల్లో ఎక్కువ మంది హైదరాబాద్ వాసులు కావడం బాధాకరమని, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని తెలిపారు. మాజీ సీఎం వైఎస్ జగన్: "సౌదీలో జరిగిన ప్రమాదం గురించి తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాను. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ కష్ట సమయంలో మృతుల కుటుంబాలకు నా ప్రార్థనలు ఉంటాయి" అని ఆయన పోస్ట్ చేశారు. ఇతర నేతల విజ్ఞప్తి మంత్రి నారా లోకేశ్, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కూడా ఈ ఘటనపై విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు అవసరమైన సహాయం అందించాలని, మృతదేహాలను గౌరవప్రదంగా స్వదేశానికి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని షర్మిల కోరారు.

## విశాఖ ఉక్కుపై ప్రభుత్వం కీలక ప్రకటన

ఉత్పత్తికి అనుగుణంగానే జీతాలు చెల్లిస్తామని ఆ సర్క్యులర్‌లో యాజమాన్యం పేర్కొన్నట్లు కార్మిక సంఘాలు చెబుతున్నాయి. దీని వల్ల నష్టపోతామని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. దాంతో తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఈ రోజు అంటే.. సోమవారం ఉక్కు కార్యాలయం ముట్టడికి కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేసేది లేదని సీఎం చంద్రబాబు ఇప్పటికే ప్రకటించారు. తాజాగా విశాఖ ఉక్కు యాజమాన్యం తీసుకు వచ్చిన ఆదేశాల నేపథ్యంలో ప్రస్తుతం ఈ వివాదం రేగింది. సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో తమందరికీ యాజమాన్యం పూర్తి జీతాలు అందజేసిందని కార్మిక సంఘాలు చెబుతున్నాయి. నవంబర్ నుంచి మాత్రం అందుకు భిన్నంగా జీతాలు చెల్లింపు ఉంటుందని యాజమాన్యం చెబుతోందని కార్మిక సంఘాలుఅంటున్నాయి. ఉత్పత్తికి అనుగుణంగానే జీతాల చెల్లింపులు ఉంటాయని సంస్థ జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేయడం పట్ల ఆ సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. నిర్ణీత లక్ష్యానికి అనుగుణంగా 100 శాతం ఉత్పత్తి జరిగితేనే 100 శాతం జీతాలు ఇస్తామని యాజమాన్యం ఉత్తర్వుల్లో పేర్కొందని చెబుతున్నాయి. దాని వల్ల తాము నష్టపోవాల్సి వస్తుందని వాపోతున్నాయి. ముడి పదార్థాలు సరిగ్గా అందుబాటులో లేవని.. తరచూ సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయని ఆవేదన చెందుతున్నాయి. దీని వల్ల లక్షిత ఉత్పత్తి సాధించడం సాధ్యం కావడం లేదని చెబుతున్నాయి. ముడి సరుకు అందుబాటులో ఉండి.. సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ఉంటే.. ఉత్పత్తి సాధ్యమవుతుందని కార్మిక సంఘాలు స్పష్టం చేస్తున్నాయి. అలాంటి వేళ.. ప్రభుత్వం విశాఖ ఉక్కుపై కీలక ప్రకటన చేసిందని తెలుస్తోంది.

## ఐబొమ్మ నిర్వాహకుడి అరెస్ట్...

## సజ్జనార్ కు పవన్ కల్యాణ్ అభినందనలు

ప్రముఖ పైరసీ వెబ్‌సైట్లు 'ఐబొమ్మ', 'బప్పం టీవీ' నిర్వాహకుడు ఇమ్మడి రవిని అరెస్ట్ చేసిన హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులను, నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్‌ను ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభినందించారు. చిత్ర పరిశ్రమకు తీవ్ర నష్టం కలిగిస్తున్న పైరసీపై ఉక్కుపాదం మోపడం స్వాగతించదగ్గ పరిణామమని ట్వీట్ చేశారు. "సినిమా పైరసీ ముఠాను అరెస్ట్ చేసిన హైదరాబాద్ పోలీసులకు, సిటీ కమిషనర్ వీసీ సజ్జనార్ కి అభినందనలు. డబ్బుల రూపంలోనే కాదు, సృజనాత్మకతనూ పెట్టుబడిగా పెట్టి నిర్మించే సినిమాలను విడుదలైన రోజునే ఇంటర్నెట్ లో పోస్ట్ చేస్తున్న ముఠాల వల్ల చిత్ర పరిశ్రమ తీవ్రంగా నష్టపోతోంది. సినిమా విడుదలే ఒక మహా యజ్ఞంగా మారిపోయిన తరుణంలో పైరసీ ముఠాలను కట్టడి చేయడం దర్శకనిర్మాతలకు సాధ్యం కావడం లేదు. పైరసీలో కీలకంగా ఉన్న ఐబొమ్మ, బప్పమ్ వెబ్ సైట్ల నిర్వాహకుడిని హైదరాబాద్ పోలీసులు అరెస్టు చేసి, అతనితోనే వాటిని మూయించివేయడం స్వాగతించదగ్గ పరిణామం. పోలీసులకు సవాల్ విసిరే స్థాయికి పైరసీ ముఠాలు వచ్చిన తరుణంలో హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసు బృందం చేసిన ఆపరేషన్ విజయవంతమైంది. ఈ ఆపరేషన్లో భాగమైన పోలీసులకు, సిటీ కమిషనర్ వీసీసజ్జనార్ కు అభినందనలు తెలియచేస్తున్నాను.

## జైల్లో ఖైదీల సేంద్రియ వ్యవసాయం...

## నెలకు రూ.1.20 లక్షల ఆదాయం




(సందేశం టైమ్స్): జైలు అనగానే కఠిన శిక్షలు, నాలుగు గోడల మధ్య జీవితం గుర్తుకొస్తుంది. కానీ, రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు దీనికి భిన్నంగా ఖైదీల జీవితాల్లో సరికొత్త మార్పునకు శ్రీకారం చుట్టింది. అక్కడి ఖైదీలు సేంద్రియ వ్యవసాయం చేస్తూ నెలకు ఏకంగా రూ. 1.20 లక్షల ఆదాయం సంపాదిస్తున్నారు. శిక్ష అనుభవిస్తూనే నైపుణ్యాలు నేర్చుకుంటూ ఉపాధి పొందుతున్నారు. జైలు ప్రాంగణంలోని ఎనిమిది ఎకరాల విస్తీర్ణంలో 20 మంది ఖైదీలు ఈ సేంద్రియ సాగు బాధ్యతలు చూస్తున్నారు. ఎలాంటి రసాయనాలు వాడకుండా సహజ పద్ధతుల్లో కూరగాయలు, ఆకుకూరలు పండిస్తున్నారు. ఇలా పండించిన ఉత్పత్తుల ద్వారా నెలకు రూ. 1.20 లక్షల ఆదాయం వస్తుండగా, అందులో లక్ష రూపాయల విలువైన కూరగాయలను బయట ప్రజలకు విక్రయిస్తున్నారు. మిగిలిన రూ. 20 వేల విలువైన ఉత్పత్తులను జైల్లోని ఖైదీల ఆహార అవసరాలకు వినియోగిస్తున్నారు. కేవలం వ్యవసాయమే కాకుండా జైలు అధికారులు ఓ డెయిరీని కూడా సమర్థంగా నిర్వహిస్తున్నారు. ఇందులో 80 పశువులు ఉండగా, రోజూ సుమారు 200 లీటర్ల పాలు ఉత్పత్తి అవుతున్నాయి. ఈ పాలను పూర్తిగా ఖైదీల అవసరాలకే వాడుతున్నారు. పశువుల కోసం ఆరెకరాల్లో గడ్డిని కూడా పెంచుతున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఖైదీలకు ఉపాధి దొరకడమే కాకుండా వారిలో ఆత్మవిశ్వాసం పెరిగి, పునరావాసానికి మార్గం సుగమం అవుతోంది. రాజమహేంద్రవరం జైలుతో పాటు రాష్ట్రంలోని మరికొన్ని కారాగారాల్లోనూ ఖైదీలతో పెట్రోల్ బంకుల నిర్వహణ వంటి కార్యక్రమాలు చేపడుతున్నారు. జైళ్ల శాఖ అమలు చేస్తున్న ఈ సంస్కరణలపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

## హాస్టల్ విద్యార్థులకు అస్వస్థత

కొయ్యూరు (అల్లూరి జిల్లా) (సందేశం టైమ్స్): ల్లూరి జిల్లా కొయ్యూరు మండలం రాజేంద్రపాలెం బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, విరోచనాలు, జ్వరంతో 18 మంది ఆస్పత్రుల పాలయ్యారు. వారిలో 16 మంది రాజేంద్రపాలెం పిహెచ్‌సిలోనూ, ఇద్దరు విశాఖలోని కెజిహెచ్‌లోనూ చికిత్స పొందుతున్నారు. రాత్రి నుంచి వరకూ ఒక్కొక్క విద్యార్థీ అస్వస్థతకు గురవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. విషయం తెలిసి ఎటిడబ్ల్యు క్రాంతి కుమార్ రాజేంద్రపాలెం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించారు. వారి నుంచి వివరాలు సేకరించారు. ఈ ఆస్పత్రిలో తక్కువ బెడ్స్ ఉండడంతో ఒక్కో దానిపై ఇద్దరు, ముగ్గురు విద్యార్థులు చికిత్స పొందుతూ కనిపించారు.



అపారిశుధ్యమా ? కలుషిత ఆహారమా ?

విద్యార్థులు అస్వస్థతకు గురికావడానికి ఆశ్రమ పాఠశాల వద్ద నెలకొన్న అపారిశుధ్య వాతావరణమే కారణమని పలువురు చెబుతున్నారు. తాగునీరు కూడా ఇక్కడ అందడంలేదని అంటున్నారు. ఇటీవల ఓ విద్యార్థి పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థులు కేకు తిన్నారని, పాడైపోయిన కేకు తిని ఉండొచ్చని హాస్టల్ సిబ్బంది చెబుతున్నారు. విద్యార్థులు రోజువారీ ఆహారంలోనూ తేడా జరిగి ఉండొచ్చని ఇంకొంతమంది అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వైద్యాధికారులు విద్యార్థులకు అన్ని పరీక్షలు చేసి విశాఖకు శాంపిల్స్‌ను పంపించారు. నివేదిక వచ్చిన తరువాత అస్వస్థతకు కారణాలను తెలియజేస్తామని తెలిపారు. విద్యార్థులను టిడిపి నాయకులు గొలుసింగి సత్యనారాయణ పరామర్శించారు. ఘటన వివరాలను స్థానిక ఎస్ఐ కిషోర్ కుమార్ సేకరించారు.

# సౌదీ అరేబియాలో బస్సు ప్రమాదంపై

## ఆరోగ్య మంత్రి దామోదార్ రాజనర్సింహ వ్యక్తం చేసిన దిగ్భ్రాంతి

సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 17నవంబర్: సౌదీ అరేబియాలో ఉమ్రా యాత్రికులు ప్రయాణిస్తున్న బస్సు మంగళవారం జరిగిన భయంకర ప్రమాదంపై తెలంగాణ ఆరోగ్య మంత్రి దామోదార్ రాజనర్సింహ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన పలువురు సహా ఎన్నోమంది యాత్రికులు మృతి చెందడం పట్ల మంత్రి గాఢ విచారం వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు మంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇలాంటి విషాదకర ఘటన మొత్తం రాష్ట్రానికే తీవ్ర మనోవేదనను కలిగించిందని పేర్కొన్నారు.



సౌదీ అరేబియాలోని భారత రాయబార కార్యాలయం, అక్కడి అధికారులతో తెలంగాణ ప్రభుత్వం నిరంతరం సమన్వయం కొనసాగిస్తున్నదని ఆయన తెలిపారు. మరణించిన వారి గుర్తింపు, వారి మృతదేహాల రవాణా కోసం అవసరమైన అన్ని చర్యలు ప్రభుత్వ పర్యవేక్షణలో వేగవంతం చేస్తున్నట్లు వివరించారు. మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, వారి కుటుంబాలకు ఈ క్లిష్ట సమయంలో ధైర్యం దక్కాలని మంత్రి ప్రార్థించారు.

# ఆత్మహత్య కాదు... హత్య ?






- కట్టుకున్న భార్యను కడ తీర్చిన కసాయి భర్త
- తానే హత్య చేసానని ఒప్పుకున్న భర్త
- పోలీస్ అదుపులో తండ్రి కొడుకులు
- శోక సంద్రంలో మునిగిపోయిన అమ్మాయి బంధువులు
- పెద్ద రెడ్డిపేట గ్రామంలో అలుముకున్న విషాద ఛాయలు
- వరకట్న వేధింపులే మృతికి కారణమా ?

(సందేశం టైమ్స్ :-పుల్కల్ మండలం ప్రతినిధి నవంబర్ 17సంగారెడ్డి జిల్లా): అత్తింటి వేదింపులు భరించలేక ఓ వివాహిత ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఘటన పుల్కల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దరెడ్డిపేట్ గ్రామంలో శనివారం నాడు చోటు చేసుకుంది. ఏఎస్ఐ వెంకటేశం తెలిపిన వివరాల ప్రకారం సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండలంలోని బిజిలిపూర్ గ్రామా నికి చెందిన లక్ష్మి (26) ని 20 నెలల క్రితం పుల్కల్ మండలంలోని పెద్దారెడ్డిపేట గ్రామానికి చెందిన పట్నం ప్రవీణ్ తో వివాహం చేశారు. వివాహ సమయంలో రూ. 9 లక్షల నగదు, బంగారం, ఇతర సామాగ్రి వరకట్నంగా అందజేశారు. వీరి కాపురం 4 నెలల పాటు సాఫీగా సాగింది. ఆ తర్వాత నుండి అదనపు కట్నం కట్టుకున్న భర్త అత్తమామలు ముగ్గురు కలిసి అమ్మాయిని చిత్ర హింసలు చేస్తూ వరకట్నం తీసుకురావలని భర్తతో పాటు అత్తమామలు లక్ష్మిని శారీర కంగా, మానసీకంగా వేదిండం మొదలు పెట్టారు. నాలుగు నెలలపాటు సర్దుకు పోయిన వారిలో ఏలాంటి మార్పు రాలేదు. వేధింపులు తీవ్రం కావడంతో తల్లిదండ్రులకు ఫోన్ చేసి ఇక్కడి నుండి తీసుకువేళ్ళా లని చెప్పడంతో తల్లి అంబమ్మ వచ్చి పుట్టింటికి తీసుకువెళ్ళింది. 3నెలల తర్వాత భర్త ప్రవీణ్ గ్రామ పెద్దల సమక్షంలో ఇప్పటి నుంచి బాగ చూసుకుంటానని చెప్పి కాపురానికి తీసుకువచ్చాడు. నెల వరకు సంసారం బాగానే కొనసాగింది. మళ్ళీ శనివారం భర్త, అత్తమామలు ముగ్గురు కలిసి శారీ రకంగా వేదించి చిత్రహింసలకు గురి చేయ దంతో మనస్థపానికి గురై ఇంట్లోనే గదిలో దూలానికి ఉరి వేసుకుంది నమ్మ బలికించారు. కానీ అది వాస్తవం కాదు ముమ్మాటికీ ముగ్గురు ఏకమై పడక గదిలోని చిత్రహింసలు పెట్టి ప్రాణం తీసి ఉరి వేసుకున్నట్టు చిత్రీకరించారు కానీ అమ్మాయి ఒంటిపైన బట్టలు సరిగా లేకపోవడంతో పలువురికి అనుమానం వచ్చి బెదిరించారు అప్పుడు హుటాహుటిగా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాలి ముగ్గురు కలసి హుటాహుటిగా గ్రామంలో ఎవరికి తెలియకుండా సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. డాక్టర్లు పరిక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలికి 10 నెలల పాప ఉంది. మృతురాలి బంధువులు మాట్లాడుతూ ఆమె ఆత్మహత్య చేసుకునేది కాదు అని అత్తింటి వారు కట్టుకున్న భర్త అత్తమామలు కలిసి ఇష్టం వచ్చినట్టు చిత్రహింసలు చేసి తమపై అనుమానం రాకుండా హత్య చేసి దాదిని ఆత్మహత్యగా చిత్రీకరించారని అమ్మాయి బంధువులు ఆరోపిస్తున్నారు. ఇది ఎక్కడి న్యాయం కట్టుకున్న భర్త కాసాయిగా మారడం ఇంతవరకు సంజసనియం అని అన్నారు. ఇలాంటి కసాయి భర్తకు ఎలాంటి శిక్షలు వేస్తే బాగుంటుందో అలా చేసి మరొకరికి ఇలా జరగకుండా చూడాలని అలాగే అత్తమామలకు కూడా తగిన శిక్షలు వేసి మరొక్క కుటుంబంలో ఇలాంటి వేధింపులు జరగకుండా చూసే విధంగా వారిని శిక్ష విధించాలని బంధువులు ఆరోపిస్తున్నారు. మృతురాలి తల్లి అంబమ్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన్ దర్యాప్తు చేస్తున్నట్లు పుల్కల్ ఏఏసై వెంకటేశం తెలిపారు. ఈ విషయాన్ని పై అధికారి సంగారెడ్డి డి.ఎస్.పి ఆధ్వర్యంలో దర్యాప్తు చేస్తున్నారు.

# సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో

## ప్రజావాణి సమస్యలు స్వయంగా విచారించిన ఎస్పీ





సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 17, 2025: జిల్లా ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కారం కోసం చర్యలు తీసుకునేందుకు సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి/గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్, పలువురు ఫిర్యాదుదారుల నుంచి నేరుగా వినతులు స్వీకరించారు. ఫిర్యాదుదారుల సమస్యలను ఓపికగా విన్న ఎస్పీ, ప్రతి ఫిర్యాదుపై సంబంధిత ఎస్‌హెచ్ఓలకు తక్షణమే ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నారు. చట్ట అమలులో ఎటువంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా, అన్ని కేసులను పారదర్శకంగా విచారిం చాలని ఆయన అధికారులు ఆదేశించారు. సివిల్ వివాదాల్లో పోలీసుల జోక్యం వద్దని కూడా స్పష్టంగా సూచించారు. స్థానిక పోలీస్ స్టేషన్లలో సమస్యలు పరిష్కారం కానప్పుడు, మధ్యవర్తుల అవసరం లేకుండా నేరుగా జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సంప్రదించాలని ప్రజలకు ఎస్పీ పంకజ్ సూచించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదును నిరంతరం సమీక్షిస్తూ, వేగవంతమైన పరిష్కారం కోసం పోలీసులు కృషి చేస్తారని ఆయన తెలిపారు.

# ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్ -II

## ఫలితాలను విడుదల చేసిన

## ఆరోగ్య మంత్రి దామోదర్ రాజనర్సింహ



సందేశం టైమ్స్ :సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 17నవంబర్ హైదరాబాద్: రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సోమవారం హైదరాబాద్ రాష్ట్ర సచివాలయంలోని తన కార్యాలయంలో ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్%-××% నియామకాల ఫలితాలను విడుదల చేశారు. హెల్త్ సెక్రటరీ డా. క్రిస్టినా జడ్ చోంగ్తూ, మెడికల్ బోర్డు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మంత్రిగా దామోదార్ రాజనర్సింహ మాట్లాడుతూ, పారదర్శకంగా నిర్వహించిన పరీక్షల ఆధారంగా ఫలితాలను విడుదల చేసినట్టు తెలిపారు. ఆరోగ్య వ్యవస్థలో సాంకేతిక సిబ్బంది కీలక పాత్ర పోషిస్తారని, కొత్తగా ఎంపికైన ల్యాబ్ టెక్నీషియన్లు వైద్య సేవల మెరుగుదలకు దోహదపడాలన్నారు.

# కల్లుగీత కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా

## ప్రసాద్ గౌడ్ ఎన్నిక





సందేశం టైమ్స్, సంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 17: సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో జరిగిన కల్లుగీత కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా మూడవ మహాసభల్లో, అందోల్ మండలం తలెల్మే గ్రామానికి చెందిన లింగన్నగారి ప్రసాద్ గౌడ్‌ను రాష్ట్ర కమిటీ సమక్షంలో రెండోసారి జిల్లా కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ, “నాపై నమ్మకం ఉంచి మరోసారి జిల్లా కమిటీలో చోటు కల్పించిన రాష్ట్ర%-%జిల్లా నాయకులకు నా కృతజ్ఞతలు. జిల్లాలోని గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, గౌడ కులస్తుల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తాను. నాపై ఉంచిన నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ముచేయను’’ అని తెలిపారు. అలాగే, నవంబర్ 28న సూర్యాపేటలో జరగనున్న రాష్ట్ర మహాసభలను సంగారెడ్డి జిల్లాలోని గౌడ సోదరులు, కల్లుగీత కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# విద్యా విజ్ఞానిక సదస్సును

# విజయవంతం చెయ్యండి

## - జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 17నవంబర్ సంగారెడ్డి జిల్లా: నారాయణ ఖేడ్ లో 18-20 వరకు జరగనున్న ( విద్యా వైజ్ఞానిక ) సైన్స్ ఫెయిర్ ను విజయవంతం చేయాలని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు కోరారు. ఈ తక్షిల పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రేపు మధ్యాహ్నం రెండు గంటలకు రాష్ట్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు,జిల్లా కలెక్టర్, తదితరులు పాల్గొని సైన్స్ పేయర్ ను ప్రారంభిస్తారని తెలిపారు.. నారాయణ ఖేడ్ లో ఏర్పాటుచేసిన ఈ సైన్స్ పేయర్ లో ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల వందలాదిమంది విద్యార్థులు, మార్గదర్శ కులైన ఉపాధ్యాయులు పాల్గొంటారని అన్నారు.. 18వ తేదీ నాడు సాయంత్రం5 గంటలకు నుండి సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు . 19 తేదీ నాడు వివిధ ప్రాంతాల్లో ఉండే విద్యార్థులు ప్రదర్శనలు తిలకిస్తారన్నారు. 20వ తేదీ నాడు కూడా ప్రదర్శన తిలకిస్తారని అన్నారు. ఈ విజ్ఞాన సదస్సులో ఏడు విభాగాలలో దాదాపు 700 విజ్ఞాన ప్రదర్శనలు ఉంటాయన్నారు. మన జిల్లా నుండి ఈ సదస్సుకు ఎంపికైన రాష్ట్ర స్థాయిలో జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కూడా కనబరిచారన్నారు . ఈసారి కూడా అంతే అద్భుతంగా విద్యార్థులు ఉపాధ్యాయులు వారి వారి ప్రదర్శనలు తీసుకొస్తారని వాటిని ప్రత్యేకంగా మూడు రోజులపాటు అందరికీ తిలకించడానికి ఆస్కారం ఉంటుందన్నారు. మారుమూల ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఈ సదస్సును అందరు విద్యార్థులు.. ప్రతిరోజు సాయంత్రం ఐదు నుండి ఏడు గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి, డి సి ఈ బి సెక్రటరీ లింబాద్రి ,%వీజూ% లు విశ్వనాథ్ మన్మథ కిశోర్ నాగారం శ్రీనివాస్ రాములు , రాజశేఖర్ , పిజిహెచ్ఎంలు నర్సింలు పండరి, గోపాల్ యాదవ్ రెడ్డి సైన్స్ ఫెయిర్ మీడియా ఇంచార్జ్ భాస్కర్, చంద్రశేఖర్ఆచార్య రమేష్ నాగనాథ్ ,నిర్వహణలో వివిధ విభాగాలలో బాధ్యతలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## మానూరు మండలంలో ఉల్లాస్ అక్షరాస్యత కార్యక్రమంపై ఒకరోజు శిక్షణా శిబిరం నిర్వహణ



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 17నవంబర్ సంగారెడ్డి జిల్లా: నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండల కేంద్రంలో మండల సమాఖ్య కార్యాలయంలో సోమవారం ఉల్లాస్ అక్షరాస్యత కార్యక్రమం మరియు టాస్ లో భాగంగా గ్రామ సంఘం ఓబీలు, వి.ఓ.ఏ లకు ఇతర జిల్లాల సీ.ఆర్.పిలు ఒకరోజు శిక్షణను అందించారు. మహిళా సంఘాల సభ్యులు చదవడం%-%రాయడం నేర్చుకునే విధానం, సంఘ సమావేశాల నిర్వహణ పద్ధతులు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వయోజన విద్యాధికారి వెంకట్ రెడ్డి, సునీత, జహేద (సీ.ఆర్.పిలు), అంతయ్య (ఏ.పి.యం), మండల జిల్లా సమాఖ్య కోశాధికారి మీనా, అకౌంటెంట్ సంజీవ్, సీసీలు, గ్రామ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, వి.ఓ.ఏలు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యులను పరామర్శించిన బీఆర్ఎస్ యువ నాయకుడు చింతా సాయినాథ్

సందేశం టైమ్స్:సంగారెడ్డి టౌన్ ప్రతినిధి 17నవంబర్: సదాశివపేట మండలంలోని పలు గ్రామాల్లో వరుసగా చోటుచేసుకున్న మరణాలతో బాధిత కుటుంబాలను బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు చింతా సాయినాథ్ పరామర్శించారు.నాగులపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ యువత అధ్యక్షుడు అశోక్ మృతి చెందిన విషయం తెలుసుకున్న వెంటనే చింతా సాయినాథ్ అక్కడికి చేరుకుని మృతదేహానికి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.అలాగే నంది కంది గ్రామానికి చెందిన మన్మథ్ రెడ్డి తల్లి మరణం పై సాయినాథ్ గ్రామాన్ని సందర్శించి మృతురాలకు నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు పరామర్శ అందించారు.తాజాగా మృతి చెందిన నాగులపల్లి గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త మల్లయ్య కుటుంబాన్ని కూడా చింతా సాయినాథ్ కలిసి సాంత్వన పలికారు.ఇదే విధంగా కోనాపూర్ గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త జాఫర్ తల్లి మరణంపై వారి కుటుంబాన్ని పరామర్శిస్తూ, అన్ని విధాలుగా పార్టీ అండగా ఉంటుందన్నారు.ఈ సందర్శన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, నాగులపల్లి గ్రామ మాజీ సర్పంచులు నాగేశ్, బాలయ్య, సంగమేష్, మాజీ ఎంపిటిసీ శివకుమార్, నాయకులు అనిల్, శివకుమార్, భాస్కర్, రమేష్, రాచన్న స్వామి, బసంతి, బీరయ్య, ముజీబ్ తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.







## బోరంచ ప్రభుత్వ పాఠశాలలో అంతర్జాతీయ విద్యార్థుల దినోత్సవం



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 17నవంబర్: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండల పరిధిలోని బోరంచ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ అఫ్ ఇండియా బృందం ఆధ్వర్యంలో అంతర్జాతీయ విద్యార్థుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.అనంతరం విద్యార్థులకు ప్రతి తరగతి నుండి విద్యార్థి విద్యార్థులు శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇంచార్జీ మహేష్ కూమార్, పాఠశాల ఉపాధ్యాయులు బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని ఆవిష్కరించిన 'మంకీ గన్' తో కోతులను భయపెట్టే కొత్త పద్ధతి



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 17నవంబర్ : సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండల పరిధిలోని బోరంచ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఈ ప్రవళిక సొంత తెలివితో మంకీ గన్ తయారు చేసింది. మంకీ గన్ అనేది తుపాకీలను కాకుండా పెద్ద శబ్దాలను ఉపయోగించి పంటలు లేదా ఆస్తి నుండి కోతులను భయపెట్టడానికి రూపొందించినట్లు చెప్పింది.. ఈ పరికరాలు సాధారణంగా కాల్షియం కార్బైడ్, నీరు వంటి రసాయన ప్రతిచర్యను ఉపయోగించి పెద్ద శబ్దాన్ని ఉత్పత్తి అని పేర్కొంది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివకుమార్ స్వామి,పాఠశాల సిబ్బంది విద్యార్థినికి అభినందనలు తెలిపారు.

## బూత్కూరు గ్రామంలో రైతు ఆత్మహత్య





సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 17నవంబర్ సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల్ బూత్కూరు గ్రామానికి చెందిన దాదాయిపల్లి శంకరయ్య (37), తండ్రి వీరయ్య, కూర్మగొల్ల కులానికి చెందిన వ్యక్తి కుటుంబ అవసరాల నిమిత్తం పరిచయస్తుల వద్ద చేతిబాదులుగా డబ్బులు అప్పుగా తీసుకున్నాడు. అప్పులను నిర్ణీత సమయంలో తిరిగి చెల్లించలేక మనస్తాపానికి గురైనట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ క్రమంలో 16.11.2015 సాయంత్రం 4 గంటల సమయంలో శంకరయ్య ఇంటి నుండి వ్యవసాయ పనుల కోసం బయలుదేరి తిరిగి ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతూ శోధించినప్పుడు, 17.11.2025 ఉదయం 5 గంటల సమయంలో గ్రామ పరిధిలోని వారి పత్తి చేనులో శంకరయ్య మృతదేహం కనిపించింది.స్థలాన్ని పరిశీలించిన కుటుంబ సభ్యులు, శంకరయ్య గుర్తు తెలియని పురుగుమందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడని అనుమానించారు. ఈ మేరకు మృతుడి భార్య దాదాయిపల్లి అమృత ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## ఇస్త్రీపెట్టెలో బంగారం అక్రమ రవాణా



నవంబరు17 (సందేశం టైమ్స్) :శంషాబాద్ విమానాశ్రయంలో కస్టమ్స్, డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు భారీగా బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. షార్జా నుండి హైదరాబాద్ వచ్చిన ఒక ప్రయాణికుడి వద్ద నుండి రూ. 1.55 కోట్ల విలువైన బంగారాన్ని పట్టుకున్నారు. అక్రమంగా తరలిస్తున్న ఈ బంగారం గురించి అందిన సమాచారం మేరకు అధికారులు తనిఖీలు చేపట్టారు.వివరాల్లోకి వెళితే, షార్జా నుండి వచ్చిన ప్రయాణికుడి లగేజీని అధికారులు పరిశీలించగా, ఒక ఐరన్ బాక్సులో దాచి ఉంచిన 11 బంగారు బిస్కెట్లు బయటపడ్డాయి. దీంతో వెంటనే ఆ ప్రయాణికుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసు విచారణలో భాగంగా కడప జిల్లా ప్రొద్దుటూరులో స్మగ్లింగ్ ముఠాకు సంబంధించిన కీలక సంబంధాలు వెలుగుచూశాయి.నిన్న రాత్రి ప్రొద్దుటూరులో ఒక వ్యక్తిని అరెస్ట్ చేసిన డీఆర్ఐ అధికారులు, అతను ఇచ్చిన సమాచారం ఆధారంగానే ఈ ఆపరేషన్ నిర్వహించినట్లు తెలుస్తోంది. ఈ ఘటనకు సంబంధించి మొత్తం ముగ్గురిపై కస్టమ్స్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ స్మగ్లింగ్ వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా అనే కోణంలో విచారణ కొనసాగుతోంది.

## సౌదీ ప్రమాదం... రెండు కుటుంబాల్లోని వారంతా



హైదరాబాద్, నవంబరు17 (సందేశం టైమ్స్): సౌదీలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 42 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో హైదరాబాద్ వాసులు ఎక్కువగా ఉన్నారు. మక్కా నుంచి మదీనాకు వెళ్తుండగా వీరు ప్రయాణిస్తున్న బస్సును డీజిల్ ట్యాంకర్ ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. ఇక ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన 8 మంది, మరో కుటుంబానికి చెందిన ఏడుగురు ఉన్నారు. ఎనిమిది మందిలో మహమ్మద్ అబ్దుల్ షోయబ్ అనే యువకుడు ప్రాణాలతో బయటపడ్డాడు. ప్రస్తుతం యువకుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. మిగిలిన ఏడుగురు చనిపోయినట్లుగా గుర్తించారు.

అలాగే మరో కుటుంబానికి చెందిన ఏడుగురు కూడా ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. వారికి సంబంధించి ఎలాంటి సమాచారం అందకపోవడంతో చనిపోయినట్టుగా కుటుంబసభ్యులు భావిస్తున్నారు. ఘటన జరిగిన దగ్గర నుంచి ఆ ఏడుగురు అందుబాటులో లేకుండా పోయారు. నవంబర్ 9న ట్రావెల్స్ నుంచి 20 మంది, ఫ్లై జోన్ నుంచి మరో 24 మంది మక్కాకు బయలుదేరి వెళ్లారు. మక్కాలో దర్శనం తర్వాత మదీనాకు 40 మంది బయలుదేరగా.. నలుగురు మాత్రం మక్కాలోనే ఉండిపోయారు. ఇక ఈ ప్రమాదంలో ఒకరు ప్రాణాలతో బయటపడగా మిగిలిన 39 మంది చనిపోయినట్లుగా కుటుంబసభ్యులు భావిస్తున్నారు.

(Sandesham Times) TG TEL/25/A0348"Title: Sandesham Times"Address: 3-82, Ananthagiri, Singavaram, Suryapet, Telangana – 508 206"Email:sandeshamtimes@gmail.com | Website: https://sandeshamtimes.com. Publisher & Printer: Amrutha Venkat Media Publication Private Limited,"3-82, Singaram, Ananthagiri Mandal, Suryapet District, Telangana – 508206" Phone: 9052045435."Printed at: Sunday Printing Press,"3-4297, Saraswathi Complex, SVN Colony, Guntur, Andhra Pradesh – 522 006